క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల కారణంగా సోమవారం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఏరియా, అలకాపురి, హైటెక్ కాలనీ, రామ్‌నగర్, చైతన్యపురి, కనకదుర్గ కాలనీ, శాస్త్రినగర్, వెంకటరమణ కాలనీ, ఇందిరానగర్, రూబినగర్, సాగర్ రోడ్డు, మారుతినగర్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోమ యుగంధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పోలగోని నరేష్, కోశాధికారిగా పైళ్ల నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా మల్లెబోయిన సత్తయ్య, సహాయ కార్యదర్శిగా ఎక్కూరి చిరంజీవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సామ కొండల్‌రెడ్డి, మాజీ కార్యదర్శి పన్నాల నరేందర్‌రెడ్డి, లారీ యజమానులు వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి, రమేష్, కృష్ణారెడ్డి, సైదులు, ప్రవీణ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

హిందూ వాహిని జిల్లా కమిటీ ఎన్నిక

రామగిరి(నల్లగొండ) : హిందూ వాహిని జిల్లా నూతన కమిటీని ఆదివారం నల్లగొండలోని ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ బాధ్యులు చెన్నమోని శ్రీనివాస్, విశ్వప్రసాద్, సంగపాక రాంబాబుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెద్దబోయిన రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా పందిరి మధు, తరాల నరేష్, గండికోట రాజులతో పాటు మరో 45 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

లచ్చిరాం నాయక్‌కు అవార్డు

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల్ మండల పరిధిలోని తేరట్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఉదావత్ లచ్చిరాం నాయక్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సర్వీస్ రత్న–2023 అవార్డు అందుకున్నారు. బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ దాసరి స్వప్న మహేష్ చేతుల మీదుగా ఆదివారం హైదరాబాద్‌లో లచ్చిరాం నాయక్ అవార్డు అందుకున్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించినందుకు తనకు అవార్డు ఇచ్చినట్లు లచ్చిరాం నాయక్ తెలిపారు.

పీవైఎల్ జిల్లా కమిటీ ఎన్నిక

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) 7వ మహాసభలు జిల్లా అధ్యక్షుడు అంబటి చిరంజీవి అధ్యక్షతన ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మామిడోజు వెంకన్న, ఉపాధ్యక్షుడిగా బండారు వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా బీవీ చారి, సహాయ కార్యదర్శిగా చెరుకు సైదులు, కోశాధికారిగా బొడ్డు సతీష్, సభ్యులుగా బుడిగె శ్రీనివాస్, అంబటి నర్సయ్య, గుగ్గిళ్ల నాగరాజు, అనిల్, వీరాంజనేయులు, ఆర్.వెంకన్నలు ఎన్నికయ్యారు.

బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడిగా తిరుమల్‌గౌడ్

కనగల్ : మండల పరిధిలోని దోరెపల్లి గ్రామంలో ఆదివారం బీజేపీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మాదగోని తిరుమల్‌గౌడ్, మల్లెపల్లి శ్రీధర్‌రెడ్డి ఎన్నికయ్యారు. అనంతరం బీజేపీ నాయకులు వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. తిరందాసు కనకయ్య, బైరగోని శేఖర్, సముద్రాల మల్లేష్, నరేష్, బాలకృష్ణ, అనిల్, రాజు, మహేష్, శ్రీను, నగేష్, నాగరాజు, నర్సింహ, సురేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న చెల్లమల్ల కృష్ణారెడ్డి

మునుగోడు : కోతులారం ఉప సర్పంచ్ కందుల నర్సింహ బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో కందుల నర్సింహ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఏపూరి యాదయ్య, నాయకులు శ్రీశైలంగౌడ్, కందుల సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలి

చిట్యాల : అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, ఐతరాజు నర్సింహ, చిర్రబోయిన గట్టయ్య, బొల్గూరి లింగయ్య, రాములు, రాములమ్మ పాల్గొన్నారు.

ఆపదొస్తే అంతే సంగతులు..

- 108 వాహనం, ఫైరింజన్ లేక ఇబ్బందులు
- సంఘటన జరిగితే పక్క మండలాల నుంచి వాహనాలు రావాల్సిందే
- ఇబ్బందులు పడుతున్న కేతేపల్లి వాసులు



ఫైరింజన్ రాక ఆలస్యం కావడంతో రోడ్డుపై దగ్ధమవుతున్న వాహనం(ఫైల్)

కేతేపల్లి : మండల కేంద్రంలో 108 వాహనం, ఫైరింజన్ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరిగినపుడు ఇతర ప్రాంతాల నుంచి ఆయా వాహనాలు మండలానికి వచ్చేలోపు ప్రాణ, ఆస్తినష్టం జరిగిపోతోంది. కేతేపల్లి మండల పరిధిలో 16 గ్రామాలతోపాటు 13 కిమీ జాతీయ రహదారి విస్తరించి ఉంది. పురిటి నొప్పులు పడుతున్న గర్భిణులకు, ఏదైనా ప్రమాదం జరిగినపుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందజేసి సకాలంలో ఆస్పత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడే వీలుంది. కానీ 108 వాహనం కేతేపల్లి మండలంలో అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

108 వాహనం ఇతర మండలానికి తరలింపు..

108 వాహనం అందుబాటులోకి వచ్చిన తొలిరోజుల్లో అధికారులు కేతేపల్లి మండలానికి వాహనాన్ని కేటాయించారు. ఏడాది గడిచిన అనంతరం సిబ్బంది ఉండేందుకు ఇక్కడ సరైన వసతి లేదనే కారణంతో వాహనాన్ని మరోచోటుకు తరలించారు. అప్పటి నుంచి నేటివరకు మండల కేంద్రంలో 108 వాహనం లేకపోవడంతో గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు నకిరేకల్, సూర్యాపేట, నార్కట్‌పల్లి నుంచి వాహనం వచ్చి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించడానికి సుమారు గంటకుపైగా సమయం పడుతోంది. ప్రమాదం జరిగిన తొలి గంట సమయాన్ని గోల్డెన్ అవర్ అంటారు. ఆ సమయంలో చికిత్స అందిస్తే నిండు ప్రాణాలు కాపాడవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

అగ్ని ప్రమాదాలు జరిగినా...

కేతేపల్లి మండలంలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగినట్లయితే మంటలు ఆర్పేందుకు ఫైరింజన్ కూడా సూర్యాపేట లేదా నకిరేకల్ పట్టణాల నుంచి రావాల్సిందే. ఆయా పట్టణాల నుంచి ఫైరింజన్ మండలంలోని పలు గ్రామాలకు వెళ్లాలంటే సరాసరి 30 కి.మీ ప్రయాణించాల్సి ఉంటుంది. దీంతో ఫైరింజన్ సంఘటన స్థలానికి చేరుకునేలోపే ఆస్తినష్టం జరిగిపోతోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని కేతేపల్లి మండలానికి ప్రత్యేకంగా 108 వాహనం, ఫైరింజన్ కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

స్థానికంగా వాహనం ఉండేలా చూడాలి



అత్యవసర వైద్య చికిత్స కోసం 108 వాహనం పక్క మండలాల నుంచి ఇక్కడకు రావాల్సి వస్తోంది. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. 108 వాహనం కేతేపల్లికి కేటాయించినట్లయితే ప్రమాద స్థలం నుంచి ఆస్పత్రికి త్వరగా చేరుకునే వీలుంటుంది. స్థానికంగా 108 వాహనం అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

–అక్కెనపల్లి సైదులు, కేతేపల్లి

నష్టం జరిగాక ఫైరింజన్ వస్తోంది



అగ్నిప్రమాదం జరిగితే ఫైరింజన్ మండలానికి రావడానికి సమయం పడుతోంది. ఫైరింజన్ మండల కేంద్రంలో ఉంటే ఏదైనా గ్రామంలో ప్రమాదం జరిగినట్టయితే సకాలంలో చేరుకోవచ్చు. ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చు. మండల కేంద్రంలో ఫైరింజన్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

–పల్సాటి సుధాకర్‌రెడ్డి, కొత్తపేట

అన్ని పండుగలకు సమాన ప్రాధాన్యం



తిప్పర్తిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నల్లగొండలోని హౌజింగ్ బోర్డు కాలనీలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

నల్లగొండ క్రైం : బీఆర్‌ఎస్ పాలనలో అన్ని పండుగలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నట్లు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం నల్లగొండ తహసీల్దార్ కార్యాలయంలో రంజాన్ తోఫాను ముస్లింలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగ సందర్భంగా పేదలు సంతోషంగా ఉండాలని ప్రభుత్వం దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, జెడ్పీటీసీ లక్ష్మయ్య, ఎంపీపీ సుమన్, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీను, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, ఆర్‌ఐ అమర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో రంజాన్ తోఫా అందజేత

రామగిరి(నల్లగొండ): రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని మజీద్‌లో ఆదివారం ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పేద ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వ తరపున ఎమ్మెల్యే రంజాన్ కానుకలు అందజేశారు. జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మజీద్ ఇమామ్ బాబు, కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సోహెల్, బాబర్, ఎస్‌కె.మోయిజ్, రంజాన్, అలీ, అస్గర్ అలీ, తహసీల్దార్ కృష్ణయ్య అపాల్గొన్నారు.

హౌజింగ్ బోర్డులో ఇఫ్తార్ విందు

నల్లగొండ టౌన్ : పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో ఆదివారం రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మూసా అహ్మద్, కౌన్సిలర్ నవీన్‌గౌడ్, మహ్మద్‌ఆస్మి, వాజిద్, షఫీ, మన్సూర్, అబ్బాస్, లతీఫ్, హాఫీజొద్దిన్, లియాఖత్‌అలీ పాల్గొన్నారు.

నకిరేకల్ : రంజాన్ సందర్భంగా నకిరేకల్‌లోని పెద్ద మసీదులో ఆదివారం రాత్రి ముస్లింలకు సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ఇఫ్తార్ విందు ఇచ్చారు. స్థానిక కాంగ్రెస్ నేతలు గునగంటి రాజుగౌడ్, గుండా జలంధర్‌రెడ్డి, కొత్తపల్లి సైదులు, నకిరేకంటి శ్రీను, గంగారాపు గణేశ్, ఎడ్ల మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు : చండూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలో చేపట్టనున్న అభివృద్ధి పనుల విషయమై హైదరాబాద్‌లోని తన నివాసంలో మున్సిపల్ కౌన్సిలర్లతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉప ఎన్నిక సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుచేసే దిశగా కోట్ల నిధులతో శంకుస్థాపనలు చేసినట్లు వివరించారు. చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందించేవిధంగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, మిషన్ భగీరథ, డ్రెయినేజీల నిర్మాణం, డబుల్ రోడ్డు, బైపాస్ రోడ్డు పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు తెలుసుకునేందుకు త్వరలో ఇంటింటి కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కొన్‌రెడ్డి యాదయ్య, గుంటి వెంకటేశం, చిలుకూరి శ్రీనివాస్, మంచుకొండ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

శాలిగౌరారం : మండలంలోని మాధారంకలాన్ గ్రామంలో గల శ్రీవేంకటేశ్వర ఆలయంలో స్వామివారి కలాణోత్సవాన్ని ఆదివారం కనులపండువగా నిర్వహించారు. కల్యాణాన్ని వీక్షించేందుకు మండలంలోని పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉత్సవ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. స్వామివారి కల్యాణోత్సవంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి పులి రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణోత్సవంలో స్థానిక సర్పంచ్ జేరిపోతుల మంజుల చంద్రమౌళి, ఎంపీటీసీ నోముల జనార్దన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, సింగిల్ విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, నాయకులు కట్ట వెంకట్‌రెడ్డి, నూక కిరణ్, మామిడి సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన క్రియతో ఒత్తిడి దూరం

చిట్యాల : యోగా, సుదర్శన క్రియతో మానసిక, శారీరక ఒత్తిడి దూరమవుతుందని తెలంగాణ రాష్ట్ర ఆర్ట్ ఆఫ్ లివింగ్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు గురూజీ పేర్కొన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కో ఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సుదర్శన క్రియ, హ్యాపీనెస్, మెడిటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యోగాభ్యసన క్రియతో అన్ని రకాల శారీరక, మానసిక రుగ్మతలు తగ్గుతాయన్నారు. యోగా టీచర్ కిశోర్, పొట్లపల్లి నర్సింహ, నూతి వెంకటేశం, నీలకంఠం నరేష్, మైల సత్తయ్య, నారాయణ రమేష్, నాగాచారి, సత్తిరెడ్డి, చంద్రయ్య, యాదయ్య, లింగస్వామి, ధనుంజయ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నల్లగొండ క్రైం : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ యాప్‌ల వినియోగం, సీసీ కెమెరాల వల్ల కలిగే ప్రయోజనాలపై ఆదివారం వివేకానంద నగర్‌లో ప్రజలకు వివరించారు. ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా మోసపోవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి, కాలనీవాసులు మహేష్, వెంకన్న, నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాహిత్య సంబరాలకు ఆహ్వానం

చిట్యాల : హైదరాబాద్‌లోని పటాన్‌చెరువులో ఈ నెల 30న జరగనున్న తెలుగు–వెలుగు సాహిత్య వేదిక, ఎస్‌వీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది జాతీయ సాహిత్య సంబరాల, శతాధిక కవుల పురస్కార కార్యక్రమానికి చిట్యాల పట్టణానికి చెందిన నాశబోయిన నర్సింహకు ఆహ్వానం అందింది. తెలుగు–వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షుడు పీఆర్ ఎస్‌ఎస్‌ఎన్.మూర్తి, కార్యదర్శి మోటూరి నారాయణ ఆదివారం ఆహ్వాన పత్రాన్ని నర్సింహకు అందజేశారు.

నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మునుగోడు : మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పలివెల, పులిపలుపుల, బీరేల్లిగూడెం, కల్వలపల్లి, కొరటికల్ గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

శాలిగౌరారం : ఎంపీపీ గంట లక్ష్మమ్మ నేతృత్వంలో ఎస్‌జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు, వార్డుమెంబర్ బాషబోయిన వెంకన్న తోపాటు పలువురు కాంగ్రెస్, సీపీఎం నాయకులు మాధారంకలాన్ గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తాళ్ళూరి మురళి, బీఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, ప్రధాన కార్యదర్శి చాడ హరీష్‌రెడ్డి, నాయకులు కట్ట వెంకట్‌రెడ్డి, గంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిశోర్

100 పడకల ఆస్పత్రి మర్రిగూడలో ఏర్పాటు చేయాలి

మర్రిగూడ : వంద పడకల ఆస్పత్రిని మర్రిగూడలోనే ఏర్పాటుచేయాలని మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నిక సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కట్టుబడి ఉండాలని కోరారు. చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా సోమవారం నిర్వహించే మర్రిగూడ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామానికి చెందిన గునగంటి వెంకటేష్ ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, ఉప సర్పంచ్ గొర్రె అలివేలునర్సింహ, వార్డు సభ్యులు పగడాల రఘు, వట్టికోటి శేఖర్, పిట్టల కృష్ణ, యాదయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం



కనగల్ : శాబ్దుల్లాపురంలో ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల



శాలిగౌరారం : చిత్తలూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నార్కట్‌పల్లి : రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నెమ్మాని, శాపల్లి, నక్కలపల్లి, పల్లెపహడ్, అక్కెనపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు గంట్ల నర్సిరెడ్డి, కర్నాటి ఉపేందర్, ఈద మాధవి నర్సింహ, రామచంద్రారెడ్డి, మాదాసు చంద్రశేఖర్, ఎంపీటీసీలు అంజయ్య, సావిత్రి, లక్ష్మమ్మ మోహన్‌రెడ్డి, ఏఓ గిరిప్రసాద్, ఏపీఎం దూదిమెట్ల శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, స్వాతిలు పాల్గొన్నారు.

కనగల్ : అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వేమిరెడ్డిగూడెం, దోరెపల్లి, పగిడిమర్రి, శాబ్దుల్లాపురం, రేగట్టె, కురంపల్లి, పొనుగోడు, రామచంద్రాపురం, జి యడవల్లి (పీఏసీఎస్), మదనాపురం, బచ్చన్నగూడెం (పీఏసీఎస్), బోయినపల్లి (పీఏసీఎస్) కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. తీవ్ర ఎండల నేపథ్యంలో కేంద్రాల వద్ద రైతులకు, హమాలీలకు నిర్వాహకులు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాషa, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్య గౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి నర్సిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఏఓ అమరేందర్‌గౌడ్ ఏపీఎం బత్తుల నరహరి, సీసీలు విజయలక్ష్మీ, ప్రభాకర్ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

రైతుల ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

శాలిగౌరారం : రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా కొనుగోలు చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని చిత్తలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోవద్దన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 'ఏ'గ్రేడ్ ధాన్యం రూ.2060, 'బి'గ్రేడు ధాన్యం రూ.2040 మద్దతు ధర లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, వైస్ ఎంపీపీ కందుల అనిత, స్థానిక సర్పంచ్ మామిడికాయల జయమ్మ, ఎంపీటీసీ దాసరి ప్రమీల, మండల వ్యవసాయ అధికారి సౌమ్యశృతి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : శాపల్లిలో ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్, ఎంపీపీ

శాలిగౌరారంలో..

శాలిగౌరారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ జోగు సైదమ్మ, మార్కెట్ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు, పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని పాలెం గ్రామ శివారు టీకులగూడెంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం జెడ్పీటీసీ మాద ధన లక్ష్మీనగేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నోముల కేశవరాజు, ఉప సర్పంచ్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పల్లె రవి

చండూరు : గౌడ కులస్తులు పరస్పర సహకారంతో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో చండూరు గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా భీమనపల్లె శేఖర్‌గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి పల్లె రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చండూరు పట్టణంలో గౌడ కల్యాణ మండపం, శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడి నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షుడు వడ్డెపల్లి గోపాల్‌గౌడ్, సొసైటీ అధ్యక్షుడు బోడ రామలింగం, బోయపల్లి రోశయ్య గౌడ్, వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎరుకల హిమగిరిగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు వెంకట్‌గౌడ్, మొగుదాల దశరథగౌడ్, బోడ శ్రీకాంత్‌గౌడ్, కారింగు శివలింగం, పందుల వెంకన్న, పాలకూరి కిరణ్, బోడ వెంకటేశం, పందుల సత్యం, సరికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1995–96 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు శాలువా కప్పి, మెమెంటో అందజేసి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణాచారి, వెంకట్‌రెడ్డి, యోగానందం, భరత్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మజీద్‌బాబా, కళింగాచారి, నజీరుద్దీన్, ఆదిమూలం శ్రీనివాస్, గౌస్‌యాబీ, పూర్వ విద్యార్థులు ఎస్ పార్వతమ్మ, చంద్రశేఖర్, సోమయ్య, శ్రీనివాస్, వేణుగోపాలచారి, మహేష్, అశోక్, భవాని ఉన్నారు.

మూసీ రోడ్డులో ఇక వారాంతపు సంత

నకిరేకల్ : నకిరేకల్‌లో కొనసాగుతున్న వారాంతపు సంత రోడ్డు విస్తరణ పనుల కారణంగా మూసీ రోడ్డుకు మారింది. ఈ ఆదివారం నుంచి సంత మూసీరోడ్డులో నిర్వహించడం ప్రారంభించారు. నకిరేకల్ పట్టణంలో రూ.26 కోట్ల వ్యయంతో ప్రధాన రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు కొనసాగుతున్నాయి. అదేవిధంగా దుకాణాల ఎదుట డ్రెయినేజీల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కొన్ని దుకాణాలను తొలగిస్తున్నారు. దీంతో రోడ్డు వెంట సంత జరగడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. మున్సిపాలిటీ, పోలీస్ శాఖ వారు చర్చించి ట్రాఫిక్ దృష్ట్యా కూరగాయలు, పండ్లు, ఇతర అమ్మకాల సంతను మూసీ రోడ్డులోకి మార్చారు. దీంతో ట్రాఫిక్ సమస్యకు కొంత మేరకు చెక్ పడినట్లయింది.

చలివేంద్రాలు ప్రారంభం

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కెనరా బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు చలివేంద్రాలను ఆదివారం ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ కమిటీ అసిస్టెంట్ సెక్రటరీ ఏ.రాజశేఖర్ ప్రారంభించారు. యూనియన్ స్టేట్ కమిటీ మెంబర్ మునుగోటి స్వామి, బత్తుల శ్రీను, ప్రవీణ్, కిరణ్, పాపయ్య, దినేష్, విగ్నేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్, మేడి హరికృష్ణ, వెంకన్న, రమేష్, తిరుమలేష్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి వాసికి దళిత రత్న అవార్డు

నార్కట్‌పల్లి : బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి ఉత్సవాల సందర్భంగా నార్కట్‌పల్లికి చెందిన హోలియ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల శ్రీనుకు ప్రభుత్వం దళిత రత్న అవార్డు అందజేసింది. రవీంద్ర భారతిలో శనివారం జరిగిన కార్యక్రమంలో రావుల శ్రీనుకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ మంత్రి కొప్పుల ఈశ్వర్, వర్కింగ్ చైర్మన్లు మెడి పాపయ్య, జంగ శ్రీనివాస్ అవార్డు అందజేశారు.

ఆర్థికసాయం అందజేత

కట్టంగూర్ : మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన నూనె యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈమేరకు ఆదర్శ గురుకుల విద్యాలయం కట్టంగూర్‌కు చెందిన తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం రూ.40వేలు ఆర్థికసాయం అందజేసి పరామర్శించారు. ఉపాధ్యాయులు కొంక ప్రవీణ్, గండమల్ల అంతయ్య, విద్యార్థులు వడ్లకొండ అశోక్, ఆర్‌కేఎస్ మహేష్, అయితగోని రామకృష్ణ, ఉపేందర్, ఇంద్రకంటి సాయికుమార్, కుందారపు శ్రీకాంత్‌రెడ్డి, ఇంద్రకంటి నాగేష్ ఉన్నారు.



నగదు అందజేస్తున్న విద్యార్థులు